





# కరపత్రం

SINCE 2014

బుధవారం జూలై 02 2025 | సంపుటి :0 | సంచిక :257 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


# తెలంగాణకు మరణశాసనం రాసిన కెసిఆర్,హరీష్ రావు



గోదావరి మిగులు జలాలపై ఏపికి అనుకూలంగా నిర్ణయం

రాష్ట్ర నీటి హక్కులు కాపాడడంలో కెసిఆర్ పూర్తిగా విఫలం

» కాళేశ్వరంతో లక్షకోట్లు వృధా చేసిన కెసిఆర్

» అది పూర్తి చేయాలంటే మరో 50వేల కోట్లు ఖర్చు చేయాలి

» మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,జులై 1:**
తెలంగాణ జలాల విషయంలో రాజీపడేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి కుండబద్దలు కొట్టారు. రాష్ట్రానికి చెందిన నీటిహక్కులు కాపాడటంలో రాజకీయంగా, సాంకేతికంగా, న్యాయపరంగా పోరాడుతూనే ఉంటామని చెప్పారు. ప్రజాభవన్‌లో 'గోదావరి-బనకచర్ల'పై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. ప్రజాభవన్ లో బనకచర్ల ప్రాజెక్టు పైనా తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు,ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'నీటిపారుదల శాఖను పదేళ్లపాటు కేసీఆర్, హరీశ్‌రావు చూశారు. రాష్ట్ర నీటి హక్కులను వాళ్లు కాపాడతారని అందరూ భావించారు. కానీ వాళ్లే నష్టం చేశారు. 811 టీఎంసీల్లో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని.. 68 శాతం జలాలు ఏపీకి కేటాయిస్తే అభ్యంతరం లేదని 2015లో సంతకం చేశారు. 2015లో కేసీఆర్, హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు మరణశాసనంగా మారాయి. కృష్ణా పరివాహక ప్రాంతం పరంగా చూస్తే తెలంగాణకే ఎక్కువ దక్కాలి. ప్రాజెక్టులు పూర్తికాకపోవడంతో కేటాయించిన 299 టీఎంసీలు కూడా వాడుకోలేని పరిస్థితి వచ్చింది. ఉమ్మడి ఏపీలో ప్రారంభించిన ప్రాజెక్టులను పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఏపీ మాత్రం పూర్తి చేసుకున్న ప్రాజెక్టులకు నీటిని తరలించుకుపోతోందని రేవంత్‌రెడ్డి అన్నారు. నీళ్ళకు తెలంగాణ ప్రజలకు అనుబంధం ఉంది.. నీళ్లలో జరిగిన అన్యాయం పైనే తెలంగాణ ఉద్యమం కొనసాగింది.. నీళ్ల విషయంలో అందరిదీ ఏకాభిప్రాయమే.. తెలంగాణ హక్కులు కాపాడాలనేది మా ఆలోచన అన్నారు. అయితే, కేసీఆర్, హరీష్ రావుల దగ్గరే తొమ్మిదిన్నరేళ్ల పాటు నీటి పారుదల శాఖ ఉంది.. వాళ్ళ మీద పెట్టిన నమ్మకం వమ్ము చేశారు.. వాళ్ళు తీసుకున్న నిర్ణయాలు తెలంగాణకి గుది బండలాగా మారింది.. నికర జలాల మీద కేటాయింపుల్లో స్పష్టత ఉందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇక, కృష్ణా నదిలో 811 టీఎంసీలలో 299 టీఎంసీలు తెలంగాణకు చాలు అని కేసీఆర్ సంతకం చేసి వచ్చిండు అని ముఖ్యమంత్రి రేవంత్ ఆరోపించారు. అప్పుడు కూడా మేం అభ్యంతరం వ్యక్తం చేశాం..

## కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

- మూడేళ్లకే అది కాస్తా కూలేశ్వరంగా మారింది
- నీళ్ల ఫామ్ హౌజ్‌కు.. నిధులు కెసిఆర్‌కు
- నిజామాబాద్ సభలో మంత్రి సీతక్క ఘాటు విమర్శలు



**నిజామాబాద్,జులై 1:**
బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన మూడేళ్లకే కాళేశ్వరం కూలేశ్వరంగా మారిందని ఇంఛార్జీ మంత్రి సీతక్క ఎద్దేవా చేశారు. కేవలం కమిషన్ల కోసం కట్టిన ప్రాజెక్ట్ గురించి గొప్పలు చెప్పుకోవడం బిఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందన్నారు.

2లో



## పొట్ట కూటి కోసం వచ్చి కార్మికులు ప్రాణాలు కోల్పోవడం బాధకరం - కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్:**
పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో పేలుడు ఘటన చాలా దురదృష్టకరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం (జూలై 1) ఆయన ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. సిగాచి పరిశ్రమ ఫార్మా కంపెనీలకు రా మెటీరియల్ సప్లై చేస్తుందని తెలిపారు. ఘటన స్థలంలో కొన్ని మృతదేహాలు ఇప్పటికే లభించాయని.. ఇంకా 11 మంది ఆచూకీ తెలియడం లేదన్నారు. గతంలో కూడా ఓ పరిశ్రమలో షార్ట్ సర్క్యూట్ వల్ల 11 మంది చనిపోయారని.. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం ప్రభుత్వం అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు.



## ఎందరో కార్యకర్తల త్యాగం వల్లే ఈ స్థాయికి

» కలసికట్టుగా పార్టీ విజయానికి కృషి
» బిజెపిలో పాత, కొత్త భేదం లేదు
» స్థానిక ఎన్నికల నుంచి ని విజయం నమోదు చేద్దాం
» యువత ,మహిళలు పార్టీలోకి రావాలి
» కాంగ్రెస్ ఫేక్ యూనివర్సిటీని ఎదుర్కొంటాం
» బిజెపి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రామచంద్రరావు

02

**హైదరాబాద్,జులై 1:**
ఎంతో మంది కార్యకర్తల త్యాగాల ఫలితంతోనే బీజేపీ ఈ స్థాయికి చేరుకుందని బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. తనకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వడం గర్వంగా భావిస్తున్నాను.. ప్రతి కార్యకర్త గర్వించాలి.. అందరం కలిసికట్టుగా పని చేద్దాం అని పిలుపునిచ్చారు. తాను పేరుకే అధ్యక్షుడిని.. నేనెప్పటికీ కార్యకర్తనే.. మీ సేవకుడినే పేర్కొన్నారు.

## రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన: మంత్రి పొంగులేటి



2లో

**హైదరాబాద్:**
తెలంగాణలో భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన ఉంటుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం రెవెన్యూ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులు, వాటిని భూభారతి పోర్టల్‌లో నమోదు ప్రక్రియ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హమైన వాటిని పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.ప్రతి దరఖాస్తుపై సరైన విచారణ జరపాలని, సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని మంత్రి సూచించారు.

## 'రేవంత్.. మీకు, మీ హైడ్రాకు ఇవేమీ కనబడవు'



**హైదరాబాద్:**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరోసారి మండిపడ్డారు. ప్రధానంగా హైడ్రా కూల్చివేతలకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వంపై కేటీఆర్ 'ఎక్స్' వేదికగా మండిపడ్డారు.

2లో..

## బనకచర్లకు అనుమతుల తిరస్కరణ తెలంగాణ సర్కార్ విజయం: మంత్రి ఉత్తమ్



2లో..

## ప్రభుత్వ అలసత్వంతోనే పాశమైలారం ఘటన: ఎమ్మెల్సీ కవిత



**పటాన్‌చెరు:**
పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాద ఘటన దురదృష్టకరమని ఎమ్మెల్సీ కవిత అన్నారు. పటాన్‌చెరులోని ధ్రువ ఆస్పత్రిలో ప్రమాద బాధితులను ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ప్రభుత్వ అలసత్వం కారణంగానే ఈ ఘటన జరిగిందని ఆరోపించారు. పరిశ్రమల్లో సేఫ్టీపై ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. బాధితులకు గ్రీన్ ఛానల్ ద్వారా సాయం అందించాలన్నారు.



## ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు బీవీ పట్టాభిరామ్ కన్నుమూత

**హైదరాబాద్:**
తెలుగు ప్రజలకు ఎంతో సుపరిచితులైన ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ బీవీ పట్టాభి రామ్ గుండెపోటుతో కన్నుమూశారు. జూన్ 30న రాత్రి 9 గంటల 45 నిమిషాలకు ఆయన చనిపోయినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. కేవలం వ్యక్తిత్వ వికాస నిపుణుడిగానే కాకుండా హిప్నటిజంలో కూడా ఆయన దిట్ట. మెజీషియన్?గా కూడా సుపరిచితులు. మోటివేషనల్ స్పీకర్ గా ప్రసంగాలు మాత్రమే కాదు వ్యక్తిత్వ వికాసాన్ని మెరుగుపరుచుకునేందుకు ఏం చేయాలనే అంశంపై ఆయన పలు పుస్తకాలు కూడా రాశారు.వేల మందిని.. మరీ ముఖ్యంగా విద్యార్థులను తన ప్రసంగాలతో, పుస్తకాలతో మానసిక ఒత్తిడి నుంచి బయటపడేందుకు పట్టాభి రామ్ కృషి చేశారు. దాదాపు 20 సంవత్సరాలకు పైగా మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా గౌరవప్రదంగా కొనసాగారు. ప్రముఖులు, అభిమానుల సందర్శనార్థం ఆయన భౌతికకాయాన్ని ఖైరతాబాద్ లోని ఆయన నివాసంలో ఉంచనున్నారు. జులై 2న మధ్యాహ్నం 3 గంటల సమయంలో మహా ప్రస్థానంలో ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి. వ్యక్తిత్వ వికాస రంగంలో ఆయన సేవలకు గానూ ఎన్నో అవార్డులు, రివార్డులను ఆయన సొంతం చేసుకున్నారు.ఆయన రాసిన పుస్తకాల్లో.. 'కష్టపడి చదవొద్దు.. ఇష్టపడి చదవండి', 'జీనియస్ మీరు కూడా', 'విజయం మీదే' మొదలైన రచనలకు పాఠకుల నుంచి విశేష ఆదరణ దక్కింది.

# ఎందుకొచ్చిన 'సర్'?!

దేశంలో ఎన్నికలు జరిగినప్పుడల్లా ఆరోపణలు రావటం, మౌనంగా ఉండిపోయి నెలలు గడిచాక ముక్తసరిగా మాట్లాడటం ఎన్నికల సంఘం(ఈసీ)కి అలవాటైపోయింది. ఈసారి మార్పేమిటంటే... ఓటర్ల జాబితా సవరణ దశలోనే దానిపై ఆరోపణలు రావటం! రాజ్యాంగంలోని 326వ అధికరణం ప్రకారం పద్దెనిమిదేళ్లు నిండిన భారతీయ పౌరులు మాత్రమే ఓటర్లుగా నమోదు చేసుకోవాలి గనుక దానికి అనుగుణంగా ఈ దఫా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్టు ఈసీ చెబుతోంది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కింద ఓటర్ల వివరాలు సేకరిస్తామంటున్నది. ఇదే మాదిరి సవరణ 2003లో జరిగింది. కానీ ఆ 'సర్' వేరు! అప్పట్లో ఇంటింటికీ వెళ్లి జాబితాలోని ఫొటోలతో ఓటర్లను పోల్చిచూడటం, అనుమానాస్పదం అనిపిస్తే తొలగించటం వగైరాలు చేశారు. 2003 జనవరి 1ని ప్రాతిపదికగా తీసుకుని, ఆ తర్వాత జాబితాల్లోకి ఎక్కినవారందరినీ సంశయ ఓటర్లుగా పరిగణించి వారి నుంచి వివిధ పత్రాలు అడగాలన్నది ఈసీ తాజా నిర్ణయం. ఇవన్నీ 1955 నాటి జాతీయ పౌరసత్వ చిట్టా (ఎన్ఆర్సీ)లో నిర్దేశించిన పత్రాలు. సారాంశంలో ఈ ఓటర్లంతా జాబితాలో కెక్కాలంటే ముందుగా ఈ దేశ పౌరులమని నిరూపించుకోవాల్సి ఉంటుంది. తమ పుట్టుకకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు మాత్రమే కాదు... తమ తల్లిదండ్రుల జనన ధ్రువీకరణ పత్రాలు కూడా అందజేయాలి. ప్రస్తుతం ఓటర్లను ఈసీ మూడు కేటగిరీలుగా విభజించింది. దాని ప్రకారం 1987 జూలై 1 లేదా అంతకుముందు జన్మించినవారు జనన ధ్రువీకరణ పత్రం లేదా పుట్టిన ఊరు ధ్రువీకరణ పత్రం... లేదా రెండూ సమర్పిస్తే సరిపోతుంది. జూలై 1, 1987%-% డిసెంబర్ 2, 2024 మధ్య జన్మించినవారు ఈ పత్రాలతోపాటు తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరి జనన లేదా ప్రాంత ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలి. ఆ తర్వాత జన్మించినవారు తమ ధ్రువీకరణ పత్రాలతోపాటు తల్లిదండ్రులిద్దరివీ కూడా సమర్పించాలి. ఇవి అందజేయలేనివారి పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తారు. తుది జాబితా ప్రచురణలోగా అందిస్తేనే తిరిగి చేరుస్తారు. ఎన్నికలను సక్రమంగా నిర్వర్తించటంలో తరచూ విఫలమవుతున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈసీ దొడ్డిదారిన ఎన్ఆర్సీని అమల్లో పెట్టజూస్తున్నదని విపక్షాలు చేస్తున్న ఆరోపణ కొట్టిపారేయదగ్గది కాదు. అలాగని దొంగ ఓటర్ల సమస్య లేదని కాదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, అటు తర్వాత రెండు విభజిత రాష్ట్రాల్లో వేర్వేరు పోలింగ్ తేదీలున్నప్పుడు తెలుగుదేశం దీన్నొక కళగా అభివృద్ధి చేసింది. అక్కడా ఇక్కడా ఓటేయించటం, తమిళనాడు వంటి పొరుగు రాష్ట్రాల నుంచి సైతం ఓటర్లను తరలించటం ఆ పార్టీకి అలవాటైన విద్య. ఇక అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్ వగైరాల్లో బంగ్లాదేశ్, మయన్మార్‌ల నుంచి వచ్చినవారు ఓటర్లుగా నమోదై ఎన్నికల ఫలితాలు తారుమారు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. అయితే అందుకు సంబంధించిన డేటా ఈసీ ఇంతవరకూ బయటపెట్టలేదు. అది విడుదల చేసివుంటే ఈ వ్యవహారం ఇంత వివాదం అయివుండేది కాదు. కానీ అలా చేయటం తన స్థాయికి తగదని సంస్థ భావిస్తున్నట్టుంది. బిహార్ మాత్రమే కాదు... వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరిగే అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో కూడా ఈ 'సర్' వచ్చిపడుతుందంటున్నారు. ఏడేళ్ల క్రితం అస్సాంలో ఈ దేశ పౌరులెందరు... ఇతరులెందరన్న ఆరా తీశారు. భారత రిజిస్ట్రార్ జనరల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సర్వే తర్వాత 40.07 లక్షల మంది 'విదేశీయులని' నిర్ధారించారు. ఎన్నో ఆందోళనలు జరిగాక ఈ సంఖ్య 19 లక్షలకు తగ్గింది. వీరిలో అన్ని మతాలవారూ ఉండగా బిచ్చగాళ్లు, నిరుద్యోగులూ, ఇల్లూ వాకిలీ లేనివారూ ఎక్కువ. ఒక ఇంట్లో పెద్దన్న 'భారతీయుడైతే' మిగిలిన అన్నదమ్ములు 'విదేశీయులు'గా ముద్రపడిన వారున్నారు. భర్తకు ఎన్ఆర్సీలో చోటు దక్కితే భార్య పేరు గల్లంతయిన ఉదంతాలు కోకొల్లలు. సైన్యంలో రిటైరై, అస్సాం సరిహద్దు పోలీసు విభాగంలో సబ్ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసే మహమ్మద్ సనావుల్లా పేరు సైతం మాయమైతే అరెస్టు చేసి నిర్బంధ శిబిరానికి తరలించారు. జాబితాలో ఉన్న కుటుంబ సభ్యులంతా గువాహటి హైకోర్టును ఆశ్రయించాక బెయిల్ దొరికింది. ఆ రాష్ట్రంలో ఏడేళ్లయినా ఇప్పటికీ లక్షల కేసులు తేలని నేపథ్యంలో ఇంత పని ఈసీ ఎందుకు నెత్తికెందుకుందన్న ప్రశ్న అందరినీ వేధిస్తోంది. బిహార్‌లో ఇప్పుడున్న ఓటర్ల సంఖ్య 7 కోట్ల 90 లక్షలు. ఇందులో 20%-%38 ఏళ్ల మధ్య వయస్కులు దాదాపు సగమని చెబుతున్నారు. ఈసీ లెక్క ప్రకారం ఈ సంఖ్య 2.93 కోట్లు. వీరు తమతోపాటు తమ తల్లిదండ్రుల్లో కనీసం ఒకరి పౌరసత్వాన్ని తేల్చిచెప్పాల్సి ఉంటుంది. నాలుగు నెలల్లో ఎన్నికలు పూర్తయి ప్రభుత్వం ఏర్పడాల్సిన బిహార్‌లో ఇది అంత తేలిగ్గా తేలే వ్యవహారమా? ఆ వంకన పాలక పక్షాల ఒత్తిడితో భారీయెత్తున ఓటర్లను తొలగించే ప్రమాదం ఉండదా? జాబితాలో చోటుదక్కనివారు న్యాయస్థానాలకెక్కితే పరిస్థితేమిటి? పాలకులుగా ఎవరున్నా పేదరికం రాజ్యమేలే బిహార్ నుంచి భారీయెత్తున వలసలుంటాయి. అక్కడ వృద్ధాప్య పింఛన్ నెలకు రూ. 700. ఇటీవలే దాన్ని రూ. 1,100 చేస్తున్నట్టు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఆర్భాటంగా ప్రకటించారు. పనుల కోసం వందలాది కిలోమీటర్లు దాటి తెలుగు రాష్ట్రాలకు వలస వస్తున్నవారి సంఖ్య తక్కువేమీ కాదు. అక్కడి జనాభాలో 7 శాతం మంది వేరే రాష్ట్రాలకు పోగా, అందులో 30 శాతం మంది ఉపాధి వెదుక్కొని వెళ్లినవారే. వారంతా వెనక్కొచ్చి తమ పత్రాల కోసం వెతుకులాడటం జరిగే పనేనా? బిహార్‌లో సకాలంలో ఎన్నికలు జరుగుతాయని ఈసీ విశ్వసిస్తోందా?

# పొట్ట కూటి కోసం వచ్చి కార్మికులు ప్రాణాలు కోల్పోవడం బాధకరం

మొదటి పేజీ తరువాయి

పొట్ట కూటి కోసం వచ్చి కార్మికులు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని.. ప్రమాద బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల్లో తనిఖీలు లంచాల కోసం జరుగుతున్నాయా.. నామ్ కే వాస్తే ప్రకారం జరుగుతున్నాయా అని ప్రభుత్వం ఒకసారి ఆలోచించాలని హితవు పలికారు. సిగాచి యాజమానానికి మరో 3 పరిశ్రమలు ఉన్నాయని... ఇప్పటికైనా అన్నింటిని తనిఖీ చేయాలని చెప్పారు.
మృతుల జాబితా వచ్చిన తరువాత ఆయా రాష్ట్రాల వారికి మా పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మిస్ అయిన వారి ఆచూకీ ప్రభుత్వం త్వరగా తెలుసుకోవాలన్నారు. శిథిలాల కింద మృతదేహాల గుర్తింపు కోసం పోలీస్ డాగ్స్?ని ఉపయోగించాలన్నారు. పరిశ్రమల ప్రాంతంలో కచ్చితంగా అంబులెన్స్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. చనిపోయిన కుటుంబాల సభ్యులు సొంత రాష్ట్రాలకు వెళ్లిపోతామంటే సహకరిస్తామని.. కేంద్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన: మంత్రి పొంగులేటి

మొదటి పేజీ తరువాయి

అవసరమైన డాక్యుమెంట్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలన్నింటినీ ఒకే డాక్యుమెంట్‌గా భూభారతి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. తిరస్కరణకు గురైన దరఖాస్తులను ఎందుకు తిరస్కరించాల్సి వచ్చిందో వివరాలను రాతపూర్వకంగా దరఖాస్తుదారులకు పంపాలన్నారు.
రాష్ట్ర వ్యాప్తంగా 594 మండలాల్లో 10,226 రెవెన్యూ సదస్సులు నిర్వహించి తద్వారా వచ్చిన 8,27,230 దరఖాస్తుల్లో ఇప్పటి వరకు 7,98,528 దరఖాస్తుల డేటాను భూభారతి పోర్టల్‌లో నమోదు చేసినట్లు మంత్రి వివరించారు. మిగిలిన వాటిని కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. భూ సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ఏప్రిల్ 17 నుంచి జూన్ 20 వరకు దశల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహించినట్లు వివరించారు. సర్వే నంబర్లలో లోపాలు పీపీబీ, ఆర్వోఆర్, నాలా, ఆర్ఎస్ఆర్ సవరణ, అప్పీల్స్, కోర్టు కేసులు, పోడు భూములు తదితర 30 రకాల భూ సమస్యలకు చెందిన 8.27 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# ఎందరో కార్యకర్తల త్యాగం వల్లే ఈ స్థాయికి

మొదటి పేజీ తరువాయి

పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక మంగళవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. కిషన్ రెడ్డి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ.. కార్యకర్తలే ఈ పార్టీకి నిజమైన సారథులు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జనసంఘ్ అభ్యర్థి పోటీ చేస్తే వెయ్యి ఓట్లు మాత్రమే వచ్చాయి.. కమ్యూనిస్టు పార్టీ గెలిచింది.. ఆనాడు జనసంఘ్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు టపాసులు కాల్చారు.. ఇదేందని కమ్యూనిస్టులు అడిగితే గత ఎన్నికల కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని సంబురాలు చేసుకుంటున్నామని చెప్పారు.. ఇవాళ అదే ఉత్సాహంతో తెలంగాణలో 8 ఎమ్మెల్యే, 8 ఎంపీ, 3 ఎమ్మెల్సీ సీట్లను కైవసం చేసుకున్నామని రామచందర్ రావు తెలిపారు. అయితే, పార్టీ కోసం సైకిల్ పై రాష్ట్రమంతటా తిరుగుతూ ఎంతో కష్టపడ్డామని టీబీజేపీ చీఫ్ రామచందర్ రావు పేర్కొన్నారు. బీజేపీ ఈ స్థాయికి వచ్చిందంటే.. ఎంతో మంది కార్యకర్తలు, నాయకులు త్యాగాలున్నాయి.. మీ చెమట కష్టంతోనే బీజేపీ ఎదిగింది.. అందరి ఆశీస్సులతో నేను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం గర్వంగా ఉంది.. ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. నక్సలైట్ల తూటాలకు బలైన బీజేపీ నాయకుల బలిదానాల వల్లే పార్టీ ఈ స్థాయికి ఎదిగింది.. బీజేపీ మాస్ క్యాడర్ పార్టీ, సిద్ధాంత బలమున్న పార్టీ.. కలిసికట్టుగా గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరేద్దామని తెలిపారు. బీజేపీలో కొత్త, పాత అనే పంచాయతీ లేదు.. నది ప్రవహించాలంటే కొత్త నీరు రావాల్సిందే అన్నారు. తెలంగాణ యువత రాజకీయాల్లోకి రావాల్సిందే అని రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఇక, యువకులారా.. మహిళలారా.. బీజేపీలోకి రండి అంటూ రామచందర్ రావు పిలుపునిచ్చారు. 33 శాతం రిజర్వేషన్ల ఆమలుతో మహిళలకు ఎన్నో అవకాశాలు రాబోతున్నాయి.. తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు.. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు గెలుపే లక్ష్యంగా పని చేస్తాను.. బీఆర్ఎస్, కాంగ్రెస్ వాట్సాప్ యూనివర్శిటీలను పెట్టుకుని ఫేక్ న్యూస్ ను ట్రోలింగ్ చేస్తున్నారు.. స్వామి వివేకానంద చెప్పిన మాటలను గుర్తు తెచ్చుకుని పోరాడుదాం.. మీకు దమ్ముంటే.. నేరుగా ఎదురుగా పోరాడదాం.. నేను క్రిమినల్ లాయర్ ను.. ఫేక్ న్యూస్ సూత్రధారులను బోనులో నిలబెట్టేందుకూ వెనుకాడనని తేల్చి చెప్పారు. రామచంద్రరావు సౌమ్యుడినే.. యుద్ధంలోకి దిగితే యోధుడినే.. కత్తి దూయడంలో ముందుంటానని చెప్పుకొచ్చారు. ఇక, తెలంగాణ ప్రజల తరపున అలుపెరుగని పోరాటం చేస్తానని తెలంగాణ కమలం పార్టీ అధినేత తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా, బీఎల్ సంతోష్ తదితరులు నాయకత్వంలో వారి సహకారంతో ముందుకెళ్తామన్నారు. 14 కోట్ల సభ్యత్వాలతో ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా భాజపా ఉంది. అలాంటి రాజకీయ పార్టీ రాష్ట్ర శాఖకు అధ్యక్షుడినయ్యా. తెలంగాణ అధ్యక్షుడిగా నన్ను ప్రకటించడం గర్వంగా భావిస్తున్నా. కార్యకర్తగానే పనిచేస్తా. పార్టీలో నాయకులంతా సమష్టిగా పనిచేస్తారు. కొత్తపాత తేడా లేదు.. ఎవరైనా భాజపాలో చేరినప్పటి నుంచే పార్టీ వ్యక్తులు. కొత్తనీరు రావాలి. యువత, మహిళలు భాజపాలో చేరాలి. పార్టీని బలపరచాలి. స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలి. కాంగ్రెస్ పార్టీ ఫేక్ న్యూస్ యూనివర్సిటీ నడుపుతోంది. భాజపా నేతలను ట్రోల్ చేస్తున్నారు. రామచందర్‌రావు సౌమ్యుడు కాదు. 14 సార్లు జైలుకు వెళ్లి వచ్చా. విద్యార్థుల కోసం పోరాడి పోలీసుల దెబ్బలు తిన్నాను. ప్రజాస్వామిక పద్ధతిలో ప్రభుత్వంపై పోరాటం చేస్తాను. తెలంగాణ ప్రజల కోసం పోరాడతాను. ప్రజలు, కార్యకర్తలు, నేతలు కలిసి రావాలి' అని రామచందర్‌రావు అన్నారు. కార్యక్రమంలో కిషన్ రెడ్డి, లక్ష్మణ్, ఈటెల, డికె అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు మరణశాసనం రాసిన కెసిఆర్,హారీష్ రావు

మొదటి పేజీ తరువాయి

పరివాహక ప్రాంతాన్ని బట్టి నీటి కేటాయింపులు చేయాలని మేం వాదించాం.. 2020లో కూడా 299 టీఎంసీలు చాలు అని చెప్పారు.. కేసీఆర్, హరీష్ రావులు నీటి కేటాయింపులు సాధించలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులు పూర్తి చేయలేదు.. కేంద్రానికి కూడా శాశ్వత పరిష్కారం ఇవ్వాలని ముందుకు రాలేదు.. కేసీఆర్ తన దాహం తీర్చుకోవడానికి.. కాళేశ్వరం పేరుతో అంచనాలు మార్చాడని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి షేప్ రావాలంటే.. ఇంకో 50 వేల కోట్లు కావాలి.. లక్ష కోట్లు ఖర్చు చేసి 50 వేల ఎకరాలకు నీరు ఇచ్చారు .. 7 వేల కోట్ల కరెంట్ బిల్లులు అయ్యాయి.. మరో 118 టీఎంసీల నీటిని సముద్రంలో కలిపారని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అయితే, గోదావరిని పూర్తిగా వాడుదామంటే నీళ్ల కేటాయింపు సమస్య, నిధుల సమస్య వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ చెప్తున్న అబద్దాలు.. మీరు జనంలోకి తీసుకెళ్లాలి అని సూచించారు. నదులు పునరుజ్జీవం కోసం కాదు.. బీఆర్ఎస్ పునరుజ్జీవం కోసం ప్రయత్నం చేస్తున్నారు అని మండిపడ్డారు. అందుకు ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు కుట్రలు చేస్తున్నారు.. ఫామ్ హౌస్ లో ఉండి క్షుద్ర పూజలు చేస్తున్నారని ఆరోపించారు. ఉమాభారతి దగ్గరకి వెళ్లి 3 వేల టీఎంసీల నీళ్ళు ఉన్నాయని కేసీఆర్ అన్నాడో అప్పుడే సమస్య మొదలైంది. చంద్రబాబు మేల్కొని.. తెలంగాణనీ ఇరకటంలోకి నెట్టిండు.. చంద్రబాబు వచ్చినా.. జగన్ వచ్చినా.. గోదావరి నీళ్లు తీసుకుపోతామన్నారు.. రోజా ఇంటికి వెళ్ళి.. గోదావరి నీళ్లు ఇస్తామని కేసీఆర్ అన్నారు.. కేసీఆర్ వైఖరి.. మా ఇంటికి వస్తే ఏం తెస్తావు.. మీ ఇంటికి వస్తె ఏం ఇస్తావు అన్నట్టు ఉందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఏపీ ప్రతిపాదిత బనకచర్ల ప్రాజెక్ట్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతులు తిరస్కరించడం తెలంగాణ ప్రభుత్వ విజయమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్‌తో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్న తెలంగాణ ప్రభుత్వ వాదనలను కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని.. అందుకే బనకచర్ల ప్రాజెక్ట్?కు పర్యావరణ అనుమతులు తిరస్కరించిందన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతులు తిరస్కరించడం తెలంగాణ ప్రభుత్వం సాధించిన విజయమని పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్‌కు సంబంధించి ఏపీ సీఎం చంద్రబాబు చేసిన వాదనలు పూర్తిగా అవాస్తమని అన్నారు.
కాగా, ఏపీ ప్రతిపాదిత బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బనకచర్ల ప్రాజెక్ట్?కు పర్యావరణ అనుమతులు ఇచ్చేందుకు నిరాకరించింది. బనకచర్ల ప్రాజెక్ట్?కు పర్యావరణ అనుమతులు ఇవ్వలేమని ఆంధ్రప్రదేశ్‌కు తేల్చిచెప్పింది. ఈ మేరకు బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఆంధ్రప్రదేశ్ పంపిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం తిప్పిపంపింది. బనకచర్ల ప్రాజెక్ట్‌కు అనుమతులు ఇవ్వాలంటే సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) పరిశీలించాల్సి ఉందని.. ఈ మేరకు సీడబ్ల్యూసీని అప్రోచ్ కావాలని ఏపీకి సూచించింది. సీడబ్ల్యూసీతో కలిసి ఫ్లడ్ వాటర్ అవేలబులిటీ అస్సెస్ చేయాలని పేర్కొంది. అంతరాష్ట్ర జల వివాదానికి క్లియరెన్స్ తెచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్‌కు సూచించిందని అన్నారు.

# బనకచర్లకు అనుమతుల తిరస్కరణ తెలంగాణ సర్కార్ విజయం: మంత్రి ఉత్తమ్

మొదటి పేజీ తరువాయి

ఏపీ ప్రతిపాదిత బనకచర్ల ప్రాజెక్ట్ కు కేంద్ర ప్రభుత్వం అనుమతులు తిరస్కరించడం తెలంగాణ ప్రభుత్వ విజయమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదస్పదంగా మారిన బనకచర్ల ప్రాజెక్ట్ పై మంగళవారం (జూలై 1) ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సంబంధిత అధికారులు ఈ పీపీలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. బనకచర్ల ప్రాజెక్ట్‌తో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్న తెలంగాణ ప్రభుత్వ వాదనలను కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని.. అందుకే బనకచర్ల ప్రాజెక్ట్‌కు పర్యావరణ అనుమతులు తిరస్కరించిందన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతులు తిరస్కరించడం తెలంగాణ ప్రభుత్వం సాధించిన విజయమని పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్‌కు సంబంధించి ఏపీ సీఎం చంద్రబాబు చేసిన వాదనలు పూర్తిగా అవాస్తమని అన్నారు. కాగా, ఏపీ ప్రతిపాదిత బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బనకచర్ల ప్రాజెక్ట్‌కు పర్యావరణ అనుమతులు ఇచ్చేందుకు నిరాకరించింది. బనకచర్ల ప్రాజెక్ట్‌కు పర్యావరణ అనుమతులు ఇవ్వలేమని ఆంధ్రప్రదేశ్‌కు తేల్చిచెప్పింది. ఈ మేరకు బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఆంధ్రప్రదేశ్ పంపిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం తిప్పిపంపింది. బనకచర్ల ప్రాజెక్ట్‌కు అనుమతులు ఇవ్వాలంటే సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) పరిశీలించాల్సి ఉందని.. ఈ మేరకు సీడబ్ల్యూసీని అప్రోచ్ కావాలని ఏపీకి సూచించింది. సీడబ్ల్యూసీతో కలిసి ఫ్లడ్ వాటర్ అవేలబులిటీ అస్సెస్ చేయాలని పేర్కొంది. అంతరాష్ట్ర జల వివాదానికి క్లియరెన్స్ తెచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్‌కు సూచించింది.

# ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు బీవీ పట్టాభిరామ్ కన్నుమూత

మొదటి పేజీ తరువాయి

బి.వి.పట్టాభిరాం ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పి.హెచ్.డి పట్టా పొందారు. ఫిలాసఫీ, సైకాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్?లో స్నాతకోత్తర పట్టా అందుకున్నారు. కెరీర్ గైడెన్స్, కౌన్సిలింగ్, జర్నలిజంలో పీజీ డిప్లమా పూర్తి చేశారు.
మానసిక శాస్త్రం, ఫిలాసఫీ గైడెన్స్ కౌన్సెలింగ్, హిప్నోథెరపీలలో అమెరికా నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్టా పొందారు. హిప్నోసిస్ పై పట్టాభి రామ్ చేసిన కృషికి గానూ1983లో ఫ్లోరిడా విశ్వవిద్యాలయం ఈయనకు డాక్టరేట్ ప్రదానం చేసి సత్కరించింది. 'ప్రశాంతి కౌన్సిలింగ్ అండ్ హెచ్.ఆర్.డి సెంటర్' పేరుతో ఆయన ఎంతోమందిలో మానసిక స్థైర్యాన్ని నింపారు

# కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

మొదటి పేజీ తరువాయి

మంగళవారం నిజామాబాద్, జహీరాబాద్ పార్లమెంట్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని నాశనం చేసిందని దుయ్యబట్టారు. 2014 తెలంగాణ నూతన రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ నిధులు, నియామకాలు అని చెప్పి నిధులన్నింటిని కెసిఆర్ కుటుంబసభ్యులు నీళ్లన్నీ ఫాంహౌస్ లోకి తరలించారని ఆరోపించారు. వరి వేస్తే రైతులకు ఉరి పడ్డట్టేనని అన్నారని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పండించిన రైతులకు రూ 500 బోనస్ ఇస్తుందని ప్రశంసించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలోని పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని, అలాగే 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇళ్లకు కరెంట్ ఇస్తోందని కొనియాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేవలం పదేళ్లలో కేవలం 60 వేల ఇళ్లు మాత్రమే మంజూరు చేసిందని, అందులో సగానికి పైగా బిల్లులు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజల్లోకి వెళ్లే విధంగా ప్రతికార్యకర్త కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రూపు రాజకీయాలు పక్కన పెట్టీ పార్టీ కోసం పనిచేయాలని తెలిపారు. గ్రూపు రాజకీయాలతో పార్టీ స్థాయి తగ్గిపోతుందని కార్యకర్తలు, నాయకులను హెచ్చరించారు. ఈ నెల 4 వ తేదిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నూతన పిసిసి నియామకం తర్వాత మొదటి సారిగా రాష్ట్రానికి వస్తున్నారని తెలిపారు. అందుకు ప్రతి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు రావాలని పిలుపు ఇచ్చారు. ఆ రోజు ప్రతి కాంగ్రెస్ నాయకులకు, పార్టీ దిశ నిర్దేశర చేస్తారని తెలిపారు. అందుకే ప్రతి నియోజక వర్గ ఇంఛార్జీలు తమ పరిధి గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, కార్పొరేషన్ ఛైర్మన్లు సురేశ్ షెట్కార్, సుదర్శన్ రెడ్డి, జీవన్ రెడ్డి, భూపతిరెడ్డి, ఈరవత్రి అనిల్, మదన్ మోహన్, లక్ష్మీ కాంతారావు, సంజయ్, బల్మూరి వెంకట్, వీరం బొజ్జ, బండి రవి తదితరులు పాల్గొన్నారు.

# 'రేవంత్.. మీకు, మీ హైడ్రాకు ఇవేమీ కనబడవు'

మొదటి పేజీ తరువాయి

తమ ఇళ్లు కూల్చొద్దని, హైకోర్టు స్టే ఆర్డర్ ఉందని నిరుపేదలు నెత్తి నోరు మొత్తుకున్నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనికరం చూపకపోవడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు. ఈ మేరకు అనేక ప్రశ్నలు సంధించారు కేటీఆర్. ' కొడంగల్లో రెడ్డికుంటని పూడ్చి మహల్ కట్టవచ్చు.. మీ అన్న తిరుపతిరెడడ ఇకి దుర్గం చెవురు ఎఫ్‌టీఎల్‌లో ఇల్లు ఉండవచ్చు. మీ రెవిన్యూ మంత్రి హిమాయత్ సాగర్‌లో ప్యాలసులు కట్టవచ్చు. మీ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి చెరువు నడుమ గెస్ట్ హౌస్ కట్టవచ్చు. కేవీపీ లాంటి పెద్దలు చెరువు బఫర్ లో గెస్ట్ హౌసులు కట్టుకోవచ్చు. పెద్ద బిల్డర్లు మీకు లంచం ఇచ్చి మూసి నదిలోనే అపార్ట్‌మెంట్ కట్టుకోవచ్చు. ఇవేమీ మీకు, మీ హైడ్రాకు కనబడవు' అని ప్రశ్నించారు.

# వయస్సు పెరిగినా యవ్వనంగా కనిపించవచ్చు

- ఈ చిన్న మార్పులు చేయండి చాలు

**గజెల్లి రాజేంద్ర ప్రసాద్, కోరుట్ల**

వయసు పెరగడాన్ని మనం ఆపలేం.. కానీ ముఖం పై వయసు తాలూకు లక్షణాలు కనిపించకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు. మనం సరైన జీవనశైలి, మంచి ఆహారం, వ్యాయామం, తగినంత నిద్ర, ఇంకా మానసిక ప్రశాంతత పాటిస్తే మన చర్మం తాజాగా, కాంతివంతంగా ఉంటుంది.

మన వయస్సును పూర్తిగా ఆపలేం. కానీ అది ముఖం మీద ఎక్కువగా కనిపించకుండా చూసుకోవడం మన చేతుల్లోనే ఉంటుంది.

- వయస్సును ఆపవచ్చు

చర్మాన్ని రోజూ సరిగా చూసుకుంటే.. వయస్సు పెరిగినా యవ్వనంగా కనిపించొచ్చు. దీనికి జీవనశైలి, ఆహారం, నిద్ర లాంటివి చాలా ముఖ్యం. ఇప్పుడు ఈ విషయాల్లో మనం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం.



- మానసిక ప్రశాంతత

మానసిక ఒత్తిడి తక్కువగా ఉంటే చర్మంపై చెడు ప్రభావాలు తగ్గుతాయి. ఒత్తిడిగా ఉంటే ముఖంపై మొటిమలు, మచ్చలు, ముడతలు వచ్చే అవకాశం ఉంటుంది. ప్రతిరోజూ కొంత సమయం ధ్యానం, ప్రాణాయామం లేదా మీకు నచ్చిన పనులకు కేటాయించండి. దీని వల్ల మనసు ప్రశాంతంగా మారుతుంది. ఈ ప్రశాంతత మీ చర్మంపై కూడా కనిపిస్తుంది.

- పోషకాలున్న ఆహారం

చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాలు చాలా అవసరం. విటమిన్ సి, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకోండి. దీని వల్ల చర్మం లోపలి నుంచి బలంగా మారుతుంది. ఇవి కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మాన్ని మృదువుగా, కాంతివంతంగా ఉంచుతాయి. తాజా పండ్లు, కూరగాయలు, జీడిపప్పు, బాదం లాంటివి చర్మానికి చాలా మంచివి.

- ఎండకు దూరంగా ఉండండి
- పొగతాగడం మానేయండి
- వ్యాయామం చేయండి
- సరిపడా నిద్ర పోండి

ఒత్తిడి లేని జీవితం హాయినిస్తుంది. ఈ మానసిక ప్రశాంతత మన ముఖం పై, ఆరోగ్యం పై స్పష్టంగా కనిపిస్తుంది.

- ప్రశాంత జీవితం ఉత్తమ ఔషధం

# దండకారణ్యంలో మరో ఎన్‌కౌంటర్ ఇద్దరు మావోయిస్టులు మృతి

**కరపత్రం బ్యూరో,హైద్రాబాద్**

ఒడిశా దండకారణ్యంలో మరోసారి ఎన్‌కౌంటర్ కలకలం రేపింది. భద్రతా బలగాలు, మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో ఒక మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ సభ్యుడితో సహా పార్టీ సభ్యుడు మృతి చెందినట్టుగా తెలిసింది.ఈ ఘటన కంధమల్ జిల్లా లో సోమవారం రోజున జరిగిందని తెలిసింది.ఒడిశా రాష్ట్రం కంధమల్ జిల్లా పోలీస్ స్టేషన్ పరిధిలోని సుఖాలద గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న భద్రతా దళాలకు మావోయిస్టులు తారాసపడ్డారు.తప్పించుకునే ప్రయత్నంలో మావోయిస్టులు భద్రతా బలగాలపై కాల్పులు జరిపారు.

వెంటనే అప్రమత్తమైన భద్రతా దళాలు ఎదురుకాల్పును



ప్రారంభించారు. ఘటనా స్థలం నుంచి భారీగా పోలీసులు మందుగుండు సామాగ్రి, రైఫిళ్లు, పిస్టోల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

- మృతి చెందిన ఇద్దరు మావోయిస్టులు చందన్, మంకుగా గుర్తించారు

ఈ ప్రాంతంలో సోదాలు కొనసాగుతున్నాయని పోలీసు వర్గాలు ధృవీకరిస్తున్నాయి.భద్రతా సిబ్బంది దట్టమైన అడవిని జల్లెడపడుతున్నారు. మృతిచెందిన మావోయిస్టులు గతంలో హింసాత్మక కార్యకలాపాలలో పాల్గొన్నారని చెబుతున్నారు.

- మావోయిస్టుల నిర్మూలన ఈ ప్రాంతంలో తీవ్రవాద ప్రభావాన్ని అరికట్టే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు

ఆపరేషన్‌ను ఖచ్చితత్వంతో, ధైర్యంగా నిర్వహించినందుకు ఒడిశా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ యోగేష్ బహదూర్ ఖురానియా ఎస్పీ హరీష్ బిసి, డివిఎఫ్ బృందాన్ని అభినందించారు.

# దేశంలోనే తొలిసారిగా - ఈ-ట్రాక్టర్ రిజిస్ట్రేషన్

**కరపత్రం బ్యూరో, హైద్రాబాద్**

మహారాష్ట్ర లోని ఠాణెలో దేశంలోనే తొలి ఎలక్ట్రిక్ ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ ఆదివారం జరిగింది.ఈ ట్రాక్టర్ ను ఆ రాష్ట్ర రవాణా మంత్రి శ్రీ ప్రతాప్ సర్నాయక్ ప్రారంభించారు.డీజిల్ ట్రాక్టర్లతో పోలిస్తే దీని నిర్వహణ ఖర్చు సున్నా.ఇంధన ఖర్చు 60-70% తగ్గుతుంది. ఎకరం పొలం దున్నడానికి కేవలం రూ.300 ఖర్చవుతుందని తయారీ సంస్థ తెలిపింది. అదే డీజిల్ ట్రాక్టర్ ఐతే 1200 రూపాయల నుండి 1500 రూపాయలు ఖర్చు అవుతుంది.వ్యవసాయ




అవసరాల కొరకు ఈ ఎలెక్ట్రానిక్ ట్రాక్టర్ రూపకల్పన



ఒక విప్లవాత్మక అడుగు అని మంత్రి అన్నారు.ప్రభుత్వం ఈ ట్రాక్టర్ కొనుగోలుపై రూ.15 లక్షల వరకు రాయితీ ఇస్తోంది.

# నియోజక వర్గాన్ని అభివృద్ధి పథం లో తీసుకెళ్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుని విమర్శించడం సిగ్గుచేటు.....

**వర్ధన్నపేట, కరపత్రం ప్రతినిధి జులై 01:**

బి ఆర్ ఎస్ నాయకులు స్థాయిలు మార్చి విమర్శిస్తున్నారు మానుకోవాలి? కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు నరుకుడు వెంకటయ్య6 సార్లు ఎమ్మెల్యే,1 ఒక్క సారి ఎంపీ అని అంటున్న ఎర్రబెల్లి దయాకర్ రావు,వర్ధన్నపేట నియోజక వర్గంలో ఉన్న దళితులను రాజకీయంగా కానీ,ఆర్థికంగా కానీ ఏ ఒక్క దళితున్ని ఏడుగనిచిండో? సమాధానం చెప్పాలనీ బి ఆర్ ఎస్ పార్టీ నాయకత్వాన్ని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం పక్షాన డిమాండ్ చేస్తున్నా.కానీ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గం నుండి ఎంపీపీ,ఎమ్మెల్యే ఒక్క నిరుపేదను మార్కెట్ కమిటీ చైర్మన్ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ ది.పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా పని చేసి ఈ నియోజక వర్గంలో కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీ లకు కొత్త భవనాలను ఇవ్వలేదు,కనీసం సర్పంచ్ లకు నిధులు ఇవ్వలేదు.దయాకర్ రావుది జనరల్ నియోజకవర్గం పాలకుర్తి అక్కడ ఓడినవ్,అక్కడనే తిరగాలి కదా,ఈ దళిత నియోజక వర్గంలో నీకేమి పని?ఒక్క దళితుడిని రాజకీయంగా ఏదిగనిస్తే దొర పెత్తనం నడువదా నే,ఏ ఒక్క దళితున్ని రాజకీయంగా ఎదుగనియలేదు.కే ఆర్ నాగరాజు యస్ ఐ నుండి సీపీ స్థాయి దాకా ఎదిగిన వ్యక్తి నాగరాజు మీద ఆధారపడిన రోజులు (దయాకర్ రావు) ఉన్నాయి.డిపార్ట్మెంట్ లో పని చేసినప్పుడు మెచ్చి నీ కేసీఆర్ ప్రభుత్వం ప్రశంసించింది.నీ లాగ రేషన్ డీలర్ స్థాయి నుండి దొర అనే కార్డ్ తో రాజకీయాలకు వచ్చినావు,దొర సహకారం తోనే రాజకీయంగా ఎదగడం జరిగింది.నియోజక వర్గ ప్రజల కు తెలుసు కానీ ఎమ్మెల్యే గా నాగరాజు కాంగ్రెస్ పార్టీ బిఫాం,రేవంత్ రెడ్డి చర్మిష వల్లా గెలుపొందారు.కోనారెడ్డి చెరువు మి (బారాస) హయములో తెగిపోతే గత పదేళ్లుగా మీరు (బారాస) పట్టించుకోలేదు ఆనాడు కనీసం అసెంబ్లీ లో మాట్లాడని చరిత్ర మీది.కానీ ఎమ్మెల్యే నాగరాజు అసెంబ్లీ సెషన్లో కోనారెడ్డి చెరువు గురించి మాట్లాడి ఎండనక ,వాన ఆనక, వడ గాలి సైతం లెక్క చేయకుండా కోనారెడ్డి చెరువు కా నుండి రోళ్ళకల్లు చెరువు వరకు నడిచి సొంత ఖర్చు తో కాలువలు జెసిబి లతో సాపు చేస్తూ రైతులకు సాగు నీరు అందించిన ఘనత ఎమ్మెల్యే నాగరాజుది.బారాసా వాళ్ళు విమర్శించడం కాదు చేతనైతే సర్పంచ్,ఎంపీటీసీ లుగా గెలుపొందు,మా సత్తా ఏందో,మి సత్తా ఏందో తెలుసుకుందాం.గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు, ఇండ్లు ఇవ్వని చరిత్ర మీది, పది సంవత్సరాలకు ముందు మళ్ళీ ఇప్పుడు రేషన్ కార్డులు, ఇండ్లు ఇస్తున్న చరిత్ర మాది కాంగ్రెస్ పార్టీ ది.దళిత ఎమ్మెల్యే నాగరాజు ని విమర్శింప చేస్తున్నా దయాకర్ రావు రాబోయే స్థానిక ఎన్నికల్లో దళిత కాలనీలలో తిరుగనివ్వమని హెచ్చరిస్తున్నాం.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెట్ పల్లి**

ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులకు సూచించారు. మెట్‌పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలన జరిపారు.

# ఐలాపూర్ లో డాక్టర్లకు సన్మానం

**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం కోరుట్ల టౌన్**

జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రభుత్వ డాక్టర్లు, ఆర్ఎంపీ డాక్టర్లను శాలువాలుతో ఘనంగా సన్మానించారు. వైద్యాన్ని వృత్తిగా కాక, మనుషుల ప్రాణాలను కాపాడే మహత్తర సేవగా అందిస్తున్న డాక్టర్లకు కృతజ్ఞతగా ఈ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




# కోరుట్ల కోర్ట్ సూపరింటెండెంట్ కు సన్మానం



**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం కోరుట్ల టౌన్**

కోరుట్ల కోర్ట్‌లో సూపరింటెండెంట్‌గా పని చేసిన మంజుల గారు సాధారణ బదిలీలో భాగంగా జగిత్యాలకు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా కోరుట్ల బార్ అసోసియేషన్ తరఫున సోమవారం సూపరింటెండెంట్ మంజులను బార్ అసోసియేషన్ సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి కొంపల్లి సురేష్, కోశాధికారి చింతకింది ప్రేమ్, క్రీడల కార్యదర్శి సుతారి నవీన్ పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం మండల ఐజె యు కార్యవర్గం ఏర్పాటు









ఐజెయు ఇబ్రహింపట్నం కార్యవర్గం

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెట్ పల్లి**


జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం టియుడబ్ల్యూజె ఐజేయు మండల ప్రెస్ క్లబ్ ఎన్నికలు మంగళవారం జరిగాయి.మెట్ పల్లి టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బూరం సంజీవ్, మెట్ పల్లి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్ ల ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి.ఈ ఎన్నికలలో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షునిగా లోక రమణ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గూడ రమేష్, ప్రధాన కార్యదర్శిగా నేమూరి ఏసురత్నం,కోశాధికారిగా పసునూరి ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కల్లెడ వినోద్, సాల్వాల ప్రవీణ్, శ్రీపాద లింబాద్రి, గుమ్మడి లక్ష్మీ నర్సయ్య గౌడ్ లు ఉన్నారు.ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# నేతన్నల రుణాలను సంపూర్ణంగా మాఫీ చేయాలి...

## - చేనేత ఐక్యవేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పరికిపండ్ల అశోక్....

కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకొని వారి రుణాలను ఎలాంటి షరతులు లేకుండా పూర్తిగా మాఫీ చేయాలని చేనేత ఐక్యవేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పరికిపండ్ల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల చేనేత శాఖ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఒక లక్ష రూపాయల వరకు మాత్రమే రుణమాఫీ చేయనున్నట్లు తెలిపిన తీర్మానం నేతన్నల పట్ల అన్యాయంగా ఉందని అశోక్ పేర్కొన్నారు. కార్మికులు అప్పుల భారంతో బతుకుదెరువు సాగిస్తున్న పరిస్థితుల్లో ఈ నిర్ణయం సరియైనది కాదని తెలిపారు. ప్రభుత్వం రుణమాఫీపై ఎలాంటి పరిమితులు లేకుండా అన్ని రకాల రుణాలను సహకార సంఘాల రుణాలతో సహా పూర్తిగా మాఫీ చేసి, తిరిగి రుణ సౌకర్యం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చేనేత రుణమాఫీ హామీ పైన రాష్ట్ర ప్రభుత్వం తీ రకాసు పెడుతున్నదని, అసలుకు మాత్రమే మాఫీ చేసి మిత్తికి మంగళం పాడేందుకు సిద్ధమైందని, నేతన్నల రుణమాఫీపై జరుగుతున్న ప్రభుత్వ కసరత్తులో ఈ విషయం బయటపడిందని, లక్షలోపు రుణం తీసుకున్న చేనేత






కార్మికులకు పూర్తి మాఫీ చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, కానీ ఇప్పుడు క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపితే రుణంలో అసలు మాత్రమే మాఫీ చేయడానికి చర్యలు చేపట్టినట్టు తెలుస్తున్నదని, వడ్డీని రుణ గ్రహీత తిరిగి బ్యాంకులకు చెల్లిస్తేనే రుణం పొందిన అసలు సొమ్ము మాఫీ జరుగుతుందని అధికారులు తేల్చి చెబుతున్నారని, ఆ విషయమై బ్యాంకులకు ఆదేశాలు జారీ చేశారని డాక్టర్ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రం మొత్తం మీద చేనేత కార్మికులు 6600 మంది ఉన్నారని, మొత్తంగా చూస్తే సుమారు 33 కోట్ల రూపాయలు మాత్రమే చేనేత రుణమాఫీ కోసం అవసరం అవుతాయని, అసలు, మిత్తి మొత్తం కలిపి రుణమాఫీ సంపూర్ణంగా చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అంతేగాక గత పదేళ్లలో చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు జరగకపోవడం మరియు ప్రస్తుత ప్రభుత్వం కూడా ఎన్నికలు వాయిదా వేయడం వల్ల సహకార వ్యవస్థ నష్టపోయిందని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే యుద్ధ ప్రాతిపదికన ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు మరియు టెస్కోకు ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాలను ఏర్పాటు చేయాలని కోరారు.

# పద్మశాలి సంఘం 3వ తర్ప సంఘం ఈ ఆర్ ఫౌండేషన్ ఇరవత్రి రాజశేఖర్ కి ఘనంగా సన్మానం



సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

ఆర్మూర్ మున్సిపాలిటీ పాత బస్టాండ్ హుస్నాబాద్ గల్లి పద్మశాలి సంఘం 3వ తర్ప పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ కార్యాలయంలో ఈరోజు ఈరవత్రి రాజశేఖర్ ని ఘనంగా సన్మానించారు. 3వ తర్ప అధ్యక్షులు చిట్ల యాగ్నెష్,కార్యదర్శి మేకల మోహన్,ఉపాధ్యక్షులు గురుడు రామచందర్ ,క్యాషియర్ అంబటి శ్రీనివాస్ , నూకల శేఖర్ ,గురుడు శ్రీనివాస్,పెంబర్తి గణేష్,బడుగు శ్రీనివాస్, దోమల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పమ్మి అశోక్ జన్మదిన వేడుకలు....





**వైరా, కరపత్రం ప్రతినిధి జులై 01:**
మంగళవారం నాడు వైరా నియోజకవర్గ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్ జన్మదిన సందర్భంగా వేడుకలు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో నిర్వహించడం ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ ను బలోపేతం చేసి యువతకు ఆదర్శంగా నిలిచి కాంగ్రెస్ పార్టీ నిత్యం కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో తన కృషి ఎంతగానో ఉందని ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ ఈ నియోజకవర్గంలో పమ్మి అశోక్ అన్నను ఆదర్శంగా తీసుకొని యూత్ కాంగ్రెస్ లో మేము అందరం కొనసాగుతున్నామని ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులగా తెలియజేస్తున్నాను అన్న ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో మరెన్నో పదవులు అన్నకు రావాలని ఆకాంక్షిస్తూ మరొకసారి యూత్ కాంగ్రెస్ తరపున మరియు తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము... ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైరా మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర గోపి, వేముల కార్తీక్, మహేష్, దుర్గా, చింతల మహేష్, నాని, దుర్గా, పండు, తదితరుకు పాల్గొన్నారు.

# బాల్కొండ లైన్స్ క్లబ్ ఈ ఆర్ ఫౌండేషన్ రాజశేఖర్ రెడ్డి కి సన్మానం



సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

ఈరోజు పంచ చార్టెడ్ అకౌంటెంట్ డే సందర్భాన్ని పురస్కరించుకుని ఈరోజు బాల్కొండ లయన్స్ క్లబ్ వారు ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ ని ఆర్మూర్ కార్యాలయం లో ఘనంగా సన్మానించారు ,బాల్కొండ లయన్స్ క్లబ్ అధ్యక్షులు దినేష్ పటేల్ ,కార్యదర్శి చాకు లింగం,లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షులు,నల్లూరు మాజీ సర్పంచ్ పెండెం జీవన్,సోన్ పేట్ మాజీ ఎంపీటీసీ యాదగిరి గౌడ్ ,కనకయ్య గౌడ్, అర్గుల్,సురేష్,రాంప్రసాద్, నూకల శేఖర్,దొండి గంగా మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ డాక్టర్స్ డే



**నిజామాబాద్, కరపత్రం ప్రతినిధి జులై (1)**

ఆర్మూర్ అఖిల పక్షల మరియు ప్రజా సంఘల ఆధ్వర్యంలో ఆర్మూర్ డివిజన్ ప్రాంతంలో గత 35 ఏళ్లుగా నిస్వార్థంగా వైద్య వృత్తి ని వ్యాపారంగా కాకుండా చేయూత స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్న ప్రముఖ వైద్యులు మధుశేఖర్ కి సన్మానం చేయటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి మైలారం బాలు, సర్వసమాజ్ అధ్యక్షులు కొట్టాల సుమన్, బిజెపి ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు మందుల బాలు, పిసిసి ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్, మాజీ సర్వ సమాజ్ అధ్యక్షులు గుండేటి మహేష్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నర్మే నవీన్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షలు మీసాల రవి, బిఆర్ఎస్ ఎస్సి సెల్ ప్రెసిడెంట్ జన్నేపల్లి రంజిత్, బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు గుంజల పృథ్వి, ప్రముఖ వ్యాపారులు తెడ్డు రాజు, మోర్ ఉదయ్, ఉమర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయంభు భక్తాంజనేయ స్వామి వారికి 108 బిందెల నీటితో అభిషేకం



**అశ్వారావుపేట, కరపత్రం ప్రతినిధి జూలై (01) :**
అశ్వారావుపేట ఉట్లపల్లి సమీపం లో గల అంకమ్మ చెరువు (పెద్ద చెరువు) కట్ట మీద స్వయంభు భక్తాంజనేయ స్వామి వారి కి మంగళవారం ఉదయం చెరువు ఆయకట్టు రైతులు 108 బిందెల నీటితో అభిషేకాలు నిర్వహించారు . పంటలు బాగా పండాలని రైతులు స్వామీ వారిని వేడుకున్నారు . ప్రతి మంగళవారం భక్తాంజనేయ స్వామి వారిని వందలాది భక్తులు దర్శించుకుంటున్నారు . స్వామి వారికి అభిషేకాలు నిర్వహిస్తారు . ఈ 108 బిందెల అభిషేకం కార్యక్రమం లో రైతులు, రైతు కుటుంబాలు పాల్గొన్నారు .

# సబ్ డివిజన్ ట్రెజరీ ఆర్మూర్ కార్యాలయంలో ఏ.టీ.ఓ.గా పదవీ బాధ్యతలు చేపట్టిన ముహమ్మద్ తాజొద్దీన్



సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

ఆర్మూర్ మండలం కేంద్రం లో ని సబ్ డివిజన్ కార్యాలయంలో మంగళవారం రోజు అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ గా ముహమ్మద్ తాజొద్దీన్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంచలంచెలు గా ఎదిగి ఈ స్థాయికి చేరి పదవీ బాధ్యతలు చేపట్టానని వివరించారు. సబ్ ట్రెజరీ కార్యాలయం ఎల్లారెడ్డి లో 9 తొమ్మిది సంవత్సరాలు క్యాషియర్ గా,క్యాషియర్ నుండి జూనియర్ అసిస్టెంట్ గా 2 రెండు సంవత్సరాలు,నిజామాబాద్ జిల్లా ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా 8 ఎనిమిది సంవత్సరాలు,నిజామాబాద్,కామారెడ్డి జిల్లాల లో విధులు నిర్వర్తించి,ఆర్మూర్ ఎస్.టీ.ఓ. గా విధులు నిర్వర్తించి,మంగళవారం రోజు జూలై 1వ తేదీన ఆర్మూర్ ఏ.టీ.ఓ. ఎన్ రాములు నుండి ఆర్మూర్ సబ్ డివిజన్ ట్రెజరీ ఏ.టీ.ఓ.గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. వివిధ శాఖల కార్యాలయాల సిబ్బంది సన్మానించారు.

# దారావత్ దేవా కుటుంబానికి చేయూతగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ

**మేళచెరువు, కరపత్రం ప్రతినిధి జులై 01:**




సూర్యాపేట జిల్లా మేళచెరువు మండలం జగ్గుతండా గ్రామ వాస్తవ్యులు ధరవత్ దేవా కి 1,20,000 రూపాయలు విలువగల రెండూ సి ఎం ఆర్ ఫ్ చెక్కులను హుజూర్నగర్ నియోజవర్గ అభివృద్ధి ప్రదాత మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి క్యాంప్ ఆఫీసులో సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బానోతు సుధాకర్ నాయక్ చేతుల మీదుగా లబ్ధిదారుడు దేవ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హేమ్లాతండా మాజీ సర్పంచ్ భూక్యా జయరాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన ఎన్ రామచంద్ర రావు కి శుభాకాంక్షలు తెలిపిన శానంపూడి సైదిరెడ్డి

కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

హైదరాబాద్ లోని వేదా కన్వెన్షన్ హాల్ లో బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎన్. రామచంద్ర రావుకి హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు



# జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా వైద్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన బేరి రామచందర్ యాదవ్

**కరపత్రం ప్రతినిధి శేరిలింగంపల్లి జూలై01**
జులై ఒకటో తేదీ వైద్య దినోత్సవ సందర్భంగా వైద్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యో నారాయణ హరి అని అంటారు అంటే వైద్యుడు దేవునితో సమానమని అన్నారు.